అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, జూన్ 28: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి గాను నాలుగు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ (2), పొలిటికల్ సైన్స్ (1), చరిత్ర (1) బోధించడానికి అర్హులైన అభ్యర్థులు జూలై 3వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు దర ఖాస్తు చేసుకోవాలని, 4వ తేదీన ఉదయం 11 గంటలకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీ కోర్సులో 55 శాతం(ఎస్సీ, ఎస్టీలు 50 శాతం) మార్కులతో పాసై ఉండాలని తెలిపారు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ నర్సయ్య పేర్కొన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీవో సుధీర్ కుమార్

స్టేషన్ ఘన్‌పూర్ జీపీ రికార్డులు సీజ్

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 28 : స్టేషన్ ఘన్‌పూర్ గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీవో సుధీర్‌కుమార్ సీజ్ చేశారు. మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని, అక్రమ నిర్మాణాలకు అనుమతులిస్తున్నాడని ఇన్‌చార్జి డీపీవో అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఆర్డీవో, గ్రామ ప్రత్యేకాధికారి డీఎస్ వెంకన్న ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీవో సుధీర్ కుమార్ విచారణ చేపట్టి రికార్డులను సీజ్ చేశారు. రికార్డులను పరిశీలించి వారం రోజుల్లో పై అధికారులకు రిపోర్టు అందించనున్నట్లు ఎంపీవో తెలిపారు. కాగా ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సత్యంను వివరణ కోరగా తాను ఎలాంటి నిధుల దుర్వినియోగం చేయలేదని తెలిపాడు.

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate
నెల్లుట్ల శాఖ - 3608

అనుబంధం –2
డిమాండ్ నోటీసు [సెక్షన్ 13(2)]

దిగువ వారికి:
1) శ్రీమతి అదునూరి వాసవి భర్త శ్రీ ఎ. రాజు, ఇం.నం. 2-5-8/G, బీరప్పగడ్డ, జనగాం, వరంగల్ - 506167.
2) శ్రీ అదునూరి రాజు తండ్రి నారాయణ, ఇం.నం. 2-5-8/G, బీరప్పగడ్డ, జనగాం, వరంగల్ - 506167.
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు.
శ్రీ/శ్రీమతి/M/s అదునూరి వాసవి భర్త శ్రీ ఎ. రాజు, నివాసం: ఇం.నం. 2–5–8/G, బీరప్పగడ్డ, జనగాం, వరంగల్ – 506167 మరియు శ్రీ/శ్రీమతి/M/s అదునూరి రాజు తండ్రి నారాయణ, నివాసం: ఇం.నం. 2–5–8/G, బీరప్పగడ్డ, జనగాం, వరంగల్ – 506167 వారు కాలానుగతంగా మా **నెల్లుట్ల (3608) శాఖ** నుండి రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

షెడ్యూల్ –ఎ
(రుణగ్రహీతచే వినియోగించుకోబడిన రుణ సదుపాయం/ల వివరాలు)

క్ర.సం.	లోన్ నంబర్	లోన్/పరిమితి స్వభావం	మంజూరు తేది	మొత్తం
1.	3608619000003	హౌసింగ్ లోన్	27.11.2015	రూ.8,00,000.00/-

షెడ్యూల్ – సి
(తేది నాటికి బకాయి వివరాలు)

క్ర.సం.	లోన్ నంబర్	లోన్/పరిమితి స్వభావం	తేది నాటికి వడ్డీతో బకాయి	వడ్డీ రేటు
1.	3608619000003	హౌసింగ్ లోన్	5,97,928.00	10.95%

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున **29.05.2024**న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ నుండి అరవై రోజులలోగా ఇప్పటి వరకు విధించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో మొత్తం బకాయి **రూ. 5,97,928.00 (ఐదు లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.
తదుపరి, మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. సదరు చట్టం మరియు/లేదా అమలులో గల ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ (8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మలను కోరడమైనది.
శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.
(గమనిక: స్పష్టంగా తెలియచేయనప్పటికీ కూడా పార్టీ వినియోగించుకున్న ఏవేని నాన్-ఫండ్ బేస్డ్ లిమిట్స్ తెలుపండి).

షెడ్యూల్ – బి
(సెక్యూరిటీ అసెట్స్ 3 వివరాలు)

క్ర.సం.	స్థిరాస్తి	టైటిల్ హోల్డర్ పేరు
1.	వరంగల్-506167, జనగాం టౌన్ మరియు మండలం వద్ద గల 89.32 చ.గజాల విస్తీర్ణపు, సర్వే నం. 404/1/3, 404/2/3, దాని ప్లాట్ నం. 2-5-P82 కలిగిన AC షీట్స్ రూఫ్ రూమ్ మరియు కాంపౌండ్ వాల్. తూర్పు: విక్రయదారు ప్లాట్, పశ్చిమం: పి. పద్మ ప్లాట్, ఉత్తరం: బి. రాజశేఖర్ ఖాళీ స్థలం, దక్షిణం: 25అ. వెడల్పు రోడ్.	అదునూరి వాసవి

తేది: 28.06.2024
ప్రదేశం: నెల్లుట్ల
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE
TS03FD4727 BAJAJ PULSAR 220 SF/ New /2021, TS26H4743 TVS RAIDER 125CC Disc/ New/ 2023, TS 26H2474 TVS XL 100/ New/ 2022, TS24H8434 HONDA SP SHINE/ New/ 2023, TS24G6833 YAMAHA R15 V4/ New/ 2022, TS24H4388 HERO HF Delux/ New/ 2022, TS16UB9678 Ashok Leyland Dost RLS BS IV/ Used/ 2019, TS24TR3190 TVS XL 100/ New/ 2023.
KANAKADURGA FINANCE LTD
Cell: 6302490793

CHANGE OF NAME
I, **KALLURI VIJAYA SRI** (New Name), previously called **KALLURI VIJAYA LAXMI** (Old Name), R/o. H.No. 3-118, Raghavareddipet Village, Tekumatla Mandal, Jayashankar Bhupalpally Dist.- 506356, T.S., India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఉప్పుగల్లు నుంచి కూనూరు మధ్య కోతకు గురైన రోడ్డు

గుంతలమయంగా సాగరం రోడ్డు

ప్రయాణం.. భయం.. భయం

- జఫర్‌గఢ్ మండలంలో ప్రమాదాలకు నెలవుగా ప్రధాన రహదారులు
- గుంతలతో నరకాన్ని తలపిస్తున్న రోడ్లు
- మరమ్మతులు చేయించాలని కోరుతున్న స్థానికులు

మండలంలోని ప్రధాన రహదారులపై ప్రయాణం భయం పుట్టిస్తోంది. రోడ్లు ప్రమా దాలకు నెలవుగా మారాయి. గుంతలతో నరకాన్ని తలపిస్తున్నాయి. సూరా రం, ఉప్పుగల్లు, కూనూరు తదితర గ్రామాల పరిధిలో గతేడాది కురిసిన వర్షాలకు ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయి. సాగరం, తిడుగు, కోనాయిచలం, కూనూరు, హిమ్మత్‌నగర్ తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ప్రాణాలు అరచేత పట్టుకుని ప్రయాణాలు చేయాల్సి వస్తున్నది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

– జఫర్‌గఢ్, జూన్ 28

మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో రోడ్లు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నాణ్యతా లోపంతో రోడ్లు గుంతలు పడి వాహనదారులతో పాటు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సూరారం, ఉప్పుగల్లు, కూనూరు తదితర గ్రామాల పరిధిలో గతేడాది కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయి. దీంతో ప్రయాణం బిక్కుబిక్కుమంటూ సాగే పరిస్థితులు ఉన్నాయి. సాగరం, తిడుగు, కోనాయిచలం, కూనూరు, హిమ్మత్‌నగర్ తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లపై బీటీ లేచిపోయింది. రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారడంతో ఆర్టీసీ బస్సులనూ నడపడం లేదు. ఆయా గ్రామస్తులు రవాణా సౌకర్యాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రోడ్లను బాగు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్లను బాగు చేయించాలి..

ఉప్పుగల్లు– కూనూరు మధ్య గగేడాది వర్షాలకు రోడ్లు కోతకు గురయ్యాయి. వీటిని బాగు చేయించాలి. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది. వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలి.
– నాయిని నరేశ్, ఉప్పుగల్లు

తరచూ ప్రమాదాలు..

గ్రామాల్లో గుంతలమయమైన రోడ్లను బాగు చేయించాలి. రోడ్లు అధ్వానంగా మారడంతో సైకిళ్లు కూడా వెళ్లలేని పరిస్థితి. రహదారులపై గుంతలు పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.
– తాటికాయల చేతన్, సాగరం

సదరం శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

సదరం శిబిరానికి 18 మంది హాజరు

జనగామ చౌరస్తా, జూన్ 28: జనగామ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం దృష్టిలోపం కలిగిన దివ్యాంగులకు నిర్వహించిన సదరం శిబిరానికి 18 మంది హాజరైనట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డీ వినత తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ వసంత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బీ తేజశ్రీ, డాక్టర్ నాగిణి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా 25 మంది దివ్యాంగులకు సదరం శిబిరం కోసం స్లాట్ బుకింగ్ కోసం అవకాశం కల్పించగా, 20 మంది బుక్ చేసుకున్నారని తెలిపారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కే రవీందర్, అడ్మిన్ అసిస్టెంట్ ఎం రమేశ్, కంప్యూటర్ ఆపరేటర్ భవాని పాల్గొన్నారు.

మన్‌పహాడ్‌లో వాన పాటలు పాడుతున్న మహిళలు

వానలు కురవాలని పాటలు

దేవరుప్పుల, జూన్ 28: వానకాలం వచ్చి నెల రోజులవుతున్నా నేటికీ సాలేటి వాన పడకపోవడంతో మహిళలు వాన పాటలు పాడుతూ వరుణ దేవుడికి పూజలు చేస్తున్నా రు. వానలేక ఓ వైపు పత్తి మొలిచినా ఎండుతుండడం, వరి నార్లు ముదిరి, నీరులేక దుక్కులు ఎండుతుండడంతో జోరుగా వానలు కురవాలని మన్‌పహాడ్‌లో మహిళా కూలీలు గంగమ్మ తల్లిని పాటల రూపంలో వేడుకున్నారు.

‘పది’ సప్లిమెంటరీలో 99.15 శాతం పాస్

జనగామ చౌరస్తా, జూన్ 28: పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు 99.15 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు డీఈవో కే రాము తెలిపారు. 117 మంది విద్యార్థులకు 116 మంది ఉత్తీర్ణులైనట్లు, ఇందులో బాలురు 98.59 శాతం కాగా, బాలికలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

డైరెక్టర్‌గా అంజయ్య ఎన్నిక

నర్మెట, జూన్ 28: విజయ పాల ఉత్పత్తిదారుల పొదుపు పరపతి, మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం జనగామ జిల్లా డైరెక్టర్‌గా నర్మెట మండల కేంద్రానికి చెందిన జంగిటి అంజయ్యను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో డైరెక్టర్‌గా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షుడు జన్నేపల్లి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గుండా శ్రీధర్‌రెడ్డి, పాడి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

సిద్ధేశ్వరాలయంలో వేలం పాటలు

బచ్చన్నపేట, జూన్28: మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వరాలయంలో వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఈవో చిందం వంశీ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 2న తలనీలాలు పోగు చేసుకొనుట, లడ్డూ, పులిహోర వేలంలో పాల్గొనే వారు ధరావత్‌తో హాజరు కావాలన్నారు. పూజారి ఓం నమశ్శివాయ, చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, కాంత్రి, భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పీవీ జయంతి

దేవరుప్పుల, జూన్ 28: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం నేతృత్వంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, పులిగిల్ల వెంకన్న, ఆకుల మల్లయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.



దేవరుప్పులలో పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జి తహసీల్దార్

పాలకుర్తి రూరల్, జూన్ 28: పాలకుర్తి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా స్టేషన్ ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన వెంకటేశం డిప్యుటేషన్‌పై హైదరాబాద్ మూసీ ప్రాజెక్టుకు బదిలీ కాగా ఆయన స్థానంలో వెంకటేశ్వర్లుకు కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

సీపీతో డీసీపీ రాజమహేంద్రనాయక్

సీపీ కలిసిన డీసీపీ

జనగామ చౌరస్తా, జూన్ 28: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూను శుక్రవారం ఇటీవల వెస్ట్‌జోన్(జనగామ) డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజమహేంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ పరిధిలోని శాంతి భద్రతలు, తదితర విషయాలపై చర్చించినట్లు సమాచారం.

రిటైర్డ్ ప్రిన్సిపాల్‌కు సన్మానం

జఫర్‌గఢ్, జూన్ 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రాజు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పోల్‌రాజ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మాజీ డీఐఈవో బైరి శ్రీనివాస్, వరంగల్ డీఐఈవో కాక మాధవరావు హాజరై విద్యారంగానికి ఆంజనేయ రాజు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆంజనేయ రాజు దంపతులను కళాశాల అధ్యాపకులు, తదితరులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

ఆంజనేయరాజును సన్మానిస్తున్న అధ్యాపకులు

ఆర్టీసీ గ్రౌండ్‌లో వంద పడకల ఆస్పత్రి

- త్వరలో నిర్మించేందుకు కృషి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 28: కేసీఆర్ పాలనలో నియోజకవర్గానికి మంజూరైన వంద పడకల ఆస్పత్రిని ఆర్టీసీ గ్రౌండ్‌లో త్వరలోనే నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ గ్రౌండ్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దవాఖాన నిర్మాణం, సిబ్బంది ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మండలంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌తో కూడిన పాఠశాల ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పిస్తానన్నారు. ఆశ్రమ పాఠశాలలు సొంత భవనాలు లేక ఇతర మండలాల్లో కొనసా గుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఏ మండలానికి మంజూరైన పాఠశాలలను ఆ మండలంలోనే ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేవాదుల కాల్వ మరమ్మతు పూర్తి చేసి ఏడాది వరకు ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తానని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, పోగుల సారంగపాణి, అంబటి కిషన్‌రాజ్, ఇల్లందుల శ్రీనివాస్, రమేశ్ నాయక్, ఎన్ యాదగిరి, గుర్రం ఫాతికుమార్, సమ్మయ్య, గట్టు రమేశ్, గట్టు మనోహర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సరిత, జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులతో సమాధానాలు చెప్పిస్తున్న ఎమ్మెల్యే కడియం

పాఠశాలల తనిఖీ

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో కోడిగుడ్లు చిన్న సైజులో ఉండడంతో వాటిని తిరిగి పంపించాలని స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. మోడల్ స్కూల్‌లోని ఇంటర్ విద్యార్థులకు సైన్స్ పాఠాలు బోధించి, ప్రశ్నలు అడగగా వారు సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై తాను గార్డియన్‌గా ఉంటానని, ప్రతి నెలా మీకు, మీ ఉపాధ్యాయులకు పరీక్షలు పెడతానని అందరూ పాస్ కావాలన్నారు. విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను కడియం రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈవో రాము, ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపీ భీంశర్మ, సీఐ ముస్కు రాజు, నోడల్ ఆఫీసర్ కొమురయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, కస్తూర్బా విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అనుమతివ్వాలి

బచ్చన్నపేట, జూన్28: పోచన్నపేట గ్రామం నుంచి మండల కేంద్రం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అనుమతివ్వాలని బీజేపీ సీనియర్ నాయకుడు మార్త భాస్కర్ అన్నారు. చాలా మంది విద్యార్థులు ఆదర్శ పాఠశాలకు వెళ్తున్నారని, వారిని ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కండక్టర్లు ఎక్కనివ్వడం లేదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థులకు అనుమతివ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

అధ్యాపకులతో మాట్లాడుతున్న ఇగ్నో డైరెక్టర్ సేనమ్ రాజు

ఏబీవీ కళాశాలను సందర్శించిన డైరెక్టర్

జనగామ చౌరస్తా, జూన్ 28: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలను శుక్రవారం ఇగ్నో డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంఎస్ సేనమ్ రాజు సందర్శించారు. కళాశాలలో ఇగ్నో స్టడీ సెంటర్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నందున పీజీ సెంటర్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందంతో ఆయన మాట్లాడుతూ ఇదే కళాశాలలో 1985 నుంచి 1999 వరకు కామర్స్ అధ్యా పకుడిగా తాను పని చేసినట్లు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇగ్నో స్టడీ సెంటర్ వరంగల్ ఎల్బీ కళాశాలలో మాత్రమే అందుబాటులో ఉందని, జనగామలో కూడా ఉంటే ఈ ప్రాంత విద్యార్థులకు నూతన కోర్సులు చదివే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నల్లా నాగిరెడ్డి

‘మహిళా శక్తి’ని సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి రూరల్, జూన్ 28: మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్లానాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శక్తి పథకంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు జీవనోపాధిని కల్పించి ఆర్థికంగా ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గేదెలు, కోళ్ల పెంపకం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎంపీడీవో అవుల రాములు, ఏపీఎం పిట్టల నరేందర్, విస్నూరు ఎంపీటీసీ మాటూరి యాకయ్య, పుస్కూరి కళింగరావు, సీసీలు వెంకటేశ్వర్లు, అనురాధ, వెంకటేశ్వర్లు, డాక్టర్ శశిధర్, యాదగిరి, శోభ, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

జఫర్‌గఢ్, జూన్ 28: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కడదూరి సుప్రియ (25) శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం.. సుప్రియ తన ఇంట్లో పనిచేస్తుండగా విద్యుత్ తీగ చేతికి తగలడంతో షాక్ వచ్చి కిందపడింది. గమనించిన కుటుంబసభ్యులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం జఫర్‌గఢ్‌లోని సీహెచ్‌సీ తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలున్నారు.

తాగునీటి కోసం తిప్పలు

జనగామ రూరల్, జూన్ 28: మండలంలోని ఎర్రకుంట తండాలో తాగునీటి కోసం గ్రామస్తులు తిప్పలు పడుతున్నారు. కొన్ని రోజులుగా ఇంటింటికీ తాగునీరు రాకపోవడంతో పక్కనున్న వ్యవసాయ బోర్ల వద్దకు మహిళలు బిందెలతో పరుగులు తీస్తున్నారు. గ్రామంలోని బోరు తక్కువ పోస్తుండడంతో వరుసక్రమంలో వచ్చి నీటిని పట్టుకుంటున్నారు. ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బోరు వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

జనగామ చౌరస్తా, జూన్ 28: విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తాండ్ర ఉప్పలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యారంగం ప్రైవేటీకరణలో రాష్ట్రం దేశంలో ముందు వరుసలో ఉందని, ఇది మారాలని అన్నారు. డీఈవో రాము మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ఉప్పలయ్య కృషి అభినందనీయమని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఉప్పలయ్య–జ్యోతి దంపతులను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఎంపీపీ మేకల కళింగరాజు, ఎంఈవో భగవాన్, ఎంఎన్‌వో రాజేందర్, వార్డు కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసరావు, ఏపీసీ చైర్మన్ జీవన జ్యోతి, కార్యదర్శి సుధీర్‌రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


డీఈవో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

డీఈవో దిష్టిబొమ్మ దహనం

జనగామ చౌరస్తా, జూన్ 28: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం డీఈవో రాము దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు దహనం చేశారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఏబీవీపీ నాయకులు గుంటుపల్లి కార్తీక్, దొంగోడి వంశీ, దేవులపల్లి నితీశ్, అరవింద్, అరుణ్, వీరేందర్, మహేందర్, ఉదయ్, రాకేశ్, సాయి పాల్గొన్నారు.